**ముఖ్యమంత్రి కార్యాలయము**

**తెలంగాణ ప్రభుత్వం**

**పత్రికా ప్రకటన-2** **15-02-2015**

**పిజి అడ్మిషన్ పొందేందుకు తమకు అవకాశం కల్పించాలన్న జూనియర్ డాక్టర్ల వినతి పట్ల ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సానుకూలంగా స్పందించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, డిఎంఇ శ్రీవివాస్ తో కలిసి జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, సందీప్, అభిలాష్ ఆదివారం ముఖ్యమంత్రిని కలిశారు. సమ్మె చేసిన రెండు నెలల కాలానికి సరిపడా కోర్సు వ్యవధిని మే 31 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూడాల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పినప్పటికీ వినకండా సమ్మె కొనసాగించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. హైకోర్టు చెప్పినా వినకుండా, పర్యవసానాలు ఆలోచించకుండా వ్యవహరించడం వల్ల ఇబ్బందులు వచ్చాయని సిఎం అన్నారు. భవిష్యత్తులో ఇలా జరగదని, విద్యా సంవత్సరం నష్టపోకుండా కాపాడాలని జూడాలు కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జూడాలు పిజి ప్రవేశ పరీక్షకు అర్హత పొందే విషయంలో అనువైన నిర్ణయం తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని, అధికారులను ఆదేశించారు.**

---

**సిపిఆర్ఓ టు సియం**